క్లుప్తంగా

ప్రతి ఉపాధి కూలీకి ఆధార్ అనుసంధానం చేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో విజయలక్ష్మి

సారంగపూర్: ప్రతి ఉపాధిహామీ కూలీకి ఆధార్ అనుసంధానం చేయాలని డీఆర్‌డీవో విజయలక్ష్మి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఎఫ్‌ఏలు ప్రతి ఉపాధి కూలీకి ఆధార్ అథెంటికేషన్ చేయించాలని ఆదేశించారు. ఆధార్ అనుసంధానం తర్వాత సోమవారం నుంచి పనులు కల్పించాలన్నారు. ఎంపీడీవో సరోజ, మేనేజర్ సుధాకర్, ఏపీవో లక్ష్మారెడ్డి ఉన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు

దస్తురాబాద్: అంధత్వ నివారణ కోసం రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వేంకటేశ్వర్లు కోరారు. మండలంలోని ఎర్రగుంట పంచాయతీలో వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, వైద్యసిబ్బందితో శనివారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ఈనెల 30న ఎర్రగుంటలో కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. వైద్యపరీక్షల కోసం వచ్చేవారికి సౌకర్యాలు కల్పించాలన్నారు. సర్పంచ్ బిల్‌సింగ్, వైద్యాధికారి కామేశ్వర్, ఆరోగ్యవిస్తరణ అధికారి వేణుగోపాల్, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయ హుండీని శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించగా రూ.69,430 వచ్చిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండాడి నాగేందర్‌రావు, నాయకులు రంజిత్‌రావు, గంగనర్సయ్య, రమేశ్, శ్రీనివాస్, అశోక్‌రావు, రవీందర్, నవీన్, సాయి, గోవర్ధన్, నరేశ్, అర్చకుడు శరత్‌చంద్రశర్మ తదితరులు ఉన్నారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ



ప్రభాకర్‌రెడ్డి

దస్తురాబాద్: నూతన ఎస్సైగా ప్రభాకర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన జ్యోతిమణిని జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ప్రభాకర్‌రెడ్డిని ప్రజాప్రతినిధులు సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై పేర్కొన్నారు.


నర్సరీల పనుల్లో వేగం పెంచాలి



రాచాపూర్‌లో పరిశీలిస్తున్న ఏపీవో ప్రమీల

లక్ష్మణచాంద: గ్రామాల్లో చేపడుతున్న నర్సరీల పనుల్లో వేగం పెంచాలని ఏపీవో ప్రమీల పేర్కొన్నారు. మండలంలోని రాచాపూర్, పొట్టపెల్లి(కే) గ్రామాల్లోని నర్సరీ పనులను శనివారం పరిశీలించారు. టీఏ దినేష్, క్షేత్ర సహాయకుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న ఎస్సై సాయికిరణ్

కుంటాల : పీఆర్టీయూ 2023 నూతన క్యాలెండర్, డైరీని తహసీల్దార్ కలీం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎస్సై సాయికిరణ్ శనివారం ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీశ్‌కుమార్, నరేశ్‌కుమార్, రాష్ట్ర బాధ్యులు సక్కరపు గజేందర్, ఉపాధ్యక్షుడు డి.వెంకట్‌రావు, కార్యదర్శి అమృతం, సభ్యులు ఎస్.నర్సయ్య, తిరుమల రెడ్డి, సగ్గం గంగాధర్, సాయబ్‌రావు ఉన్నారు.

‘మధ్యాహ్న’ తంటా

మండల వ్యాప్తంగా పాఠశాలలు	
మొత్తం:	43
ప్రాథమిక:	33
ప్రాథమికోన్నత:	02
ఉన్నత:	08
మొత్తం విద్యార్థుల సంఖ్య:	4,300 మంది
వంట గదులు ఉన్న పాఠశాలలు:	20
వంటశాల లేని పాఠశాలలు:	23

- పాఠశాలల్లో వరండా, ఇంటి వద్దనే వంటావార్పు
- భోజన నిర్వాహకుల ఇక్కట్లు
- అసంపూర్తిగా వంటగదుల నిర్మాణం
- పట్టించుకోని అధికారులు



తానూరు జెడ్పీ పాఠశాలలో శిథిలావస్థకు చేరిన గదిలో వంట చేస్తున్న నిర్వాహకులు

తానూరు: సర్కారు బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టింది. మండలంలోని పలు పాఠశాలల్లో వంట గదులు లేక నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల నిధులు మంజూరైన నిర్మాణాలు పూర్తికాలేదు. దీంతో తమ ఇంటి వద్ద వంటావార్పు చేస్తూ తంటాలు పడుతున్నారు. పాఠశాలల వరండాలు, ఆరుబయట, చెట్ల కింద, మైదానాల్లో వంట చేసి విద్యార్థులకు వండిపెడుతున్నారు.

వంట గదులు లేకనే..

బోరిగాం, బెంబర, హిప్నెల్లితండ, హిప్నెల్లి, ఝరి(బి), ఖర్బాలా, ఎల్వి గ్రామాల్లోని పాఠశాల ల్లో వంటగదులు నిర్మించారు. ఉమ్రి(కే), తొండాల, తానూరు, బామ్ని, కొలూరుతండ, కొలూరు, మొగ్లి, కళ్యాణి గ్రామాల్లో నిర్మాణం చేపట్టలేదు. నిర్వాహకులు పాఠశాల వరండా, ఆవరణలో వంటలు చేస్తూ ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణి, వాడవన, బామ్నితండాలో ఇళ్ల వద్ద వంటావార్పు చేస్తున్నారు. వర్షాలు కురిస్తే ఇళ్లలో భోజనం వండి పాఠశాలకు తీసుకురావల్సి ఉంటుంది. కొన్ని పాఠశాలలకు సిలిండర్లు అందక కట్టెల పొయ్యితో వంటలు



ఎల్వత్ గ్రామంలో ఇంటి వద్ద వంట చేస్తున్న నిర్వాహకురాలు

చేయాల్సిన పరిస్థితి. కళ్యాణి, దౌలతాబాద్, భోసి, కొలూరుతండా, మసల్గాతండా, హిప్నెల్లితండా గ్రామాల్లోని పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేక నిర్వాహకులు, విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని వాపోతున్నారు.

అసంపూర్తిగా గదుల నిర్మాణం

భోసి, కోలూరు దాగాం, కొలూరుతండా, మహలింగి, ప్రాథమిక పాఠశాలలకు గతంలో ఆర్‌వీఎం పథకం నుంచి వంటషెడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. అందులో ఇప్పటి వరకు నాలుగు మాత్రమే పూర్తికాగా మూడు అసంపూర్తిగా ఉన్నాయి. గత ఐదేళ్ల క్రితం ఈజీఎస్‌లో భాగంగా 13 పాఠశాలలకు గదులు మంజూరు కాగా, అందులో ఉమ్రి(కే), బోల్సా, బెల్‌తరోడా గ్రామాల్లో పనులు పూర్తికాలేదు. మండలంలోని 25కు పైగా పాఠశాలకు వంట గదులు లేవు. దీంతో భోజనం వండిన తర్వాత వంట పాత్రలను శుభ్రం చేసి తరగతి గదుల్లో ఉంచుతున్నారు. ముందే గదుల కొరత పాఠశాల గదిలో పొగ చేరుకుని విద్యార్థుల చదువుకు ఇబ్బంది కల్గుతుందని పోషకులు పేర్కొంటున్నారు.

వంట గది నిర్మించాలి



వంట గది నిర్మించాలని అధికారులను కోరినా పట్టించుకోలేదు. వర్షం కురిస్తే వంట చేయడానికి ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా వంట గది నిర్మించి సమస్య పరిష్కరించాలి. – సాయంబాయి, వంట నిర్వాహకురాలు, తానూరు

శిథిల గదిలో వంటలు



పాఠశాలకు వంట గది లేదు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో వంటలు చేస్తున్నా. కిటికీలకు తలుపు లేక ఈదురు గాలులు వస్తే వంట చేయడానికి ఇబ్బందిగా ఉంది. – సవితాబాయి, వంట నిర్వాహకురాలు

చర్యలు తీసుకుంటాం

అసంపూర్తిగా ఉన్న వంట గదుల నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకంటాం. అన్ని పాఠశాలల్లో గదుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే గదుల నిర్మిస్తాం. పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం.
– సుభాష్, ఇన్‌చార్జి ఎంఈవో

చాయ్‌వాలా.. పెయింటింగ్‌లో భళా



బండి సంజయ్‌కు చిత్రపటం అందిస్తున్న శ్యాంరావు



పెయింటింగ్ వేస్తున్న శ్యాంరావు

- చిత్రాలు గీస్తూ అబ్బురపరుస్తున్న కదం శ్యాంరావు

భైంసాటౌన్: కుటుంబ పోషణ కోసం టీ దుకాణం నిర్వహిస్తూ, తీరిక సమయాల్లో చిత్రాలు గీస్తూ భళా అనిపించుకుంటున్నాడు కదం శ్యాంరావు. వృత్తి కోసం చాయ్‌వాలాగా పనిచేస్తూ, ప్రవృత్తిగా పెయింటింగ్‌లో రాణిస్తున్నాడు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ భైంసాకు వచ్చిన సందర్భంగా ఆయన చిత్రపటం గీసి కానుకగా ఇచ్చాడు. ఇలా రాజకీయ నాయకుల చిత్రపటాలే కాకుండా దేవతలు, ప్రముఖులు, ఇతరులు కోరిన విధంగా చిత్రపటాలు వేస్తూ పలువురి మెప్పు పొందుతున్నాడు. భైంసా మండలంలో హస్గుల్ గ్రామానికి చెందిన కదం శ్యాంరావు గత కొన్నేళ్లుగా భైంసాలోని భోకర్ చౌరస్తా సమీపంలో టీ దుకాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. పదో తరగతి వరకు చదువుకున్న శ్యాంరావు తనకు ఆసక్తి ఉన్న పెయింటింగ్‌లో రాణించేందుకు తీరిక సమయాల్లో ఇంటివద్ద సాధన చేసేవాడు. ఈ క్రమంలో ప్రముఖులు, రాజకీయ నాయకులు, దేవతలు, ప్రకృతి చిత్రపటాలు వేయడం నేర్చుకున్నాడు. దీంతో శ్యాంరావ్ చిత్రకళ గురించి తెలిసినవారు అతనితో బొమ్మలు వేయించుకుంటున్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో ఖానాపూర్



పట్టణంలో పర్యటిస్తున్న మాజీ రాథోడ్ రమేశ్

ఖానాపూర్: పేరుకే నియోజకవర్గమైన ఖానాపూర్ అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ఆరోపించారు. పట్టణంలోని విద్యానగర్, పద్మావతినగర్ కాలనీల్లో చేపట్టిన ‘ప్రజాగోస బీజేపీ భరోసా’ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ఎనిమిదేళ్లుగా ఖానాపూర్‌లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఎన్నిక హామీ అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. నాయకులు సంతోష్, శ్రీనివాస్, రాము, బుచ్చన్న, మల్లయ్య, మోహన్, రవీందర్‌రెడ్డి, భూమన్న, రాజేశ్వర్, ఉపేందర్, మనోజ్, అనిల్‌రావు, మల్లేశ్, రాజన్న, కిషన్, పరమేశ్వర్‌గౌడ్, నగేశ్, సురేందర్, శివ, జీవన్, రుస్తుం, నయిమ్, లక్ష్మణ్, రాజేశ్వర్, రంజిత్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగపూర్: బీజేపీ మండల కోశాధికారి మేకల నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలో బాధిత కుటుంబాన్ని శనివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్, మాజీ కౌన్సిలర్ గణేశ్, మండల అధ్యక్షుడు విలాస్, నాయకులు తిరుమలచారి, అంబాజీ పరామర్శించారు.

దశలవారీగా గ్రామాల అభివృద్ధి చేస్తాం

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: దశలవారీగా గ్రామాల అభివృద్ధి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్వత్ గ్రామంలో 75 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, రైతుబీమా, రైతుబంధు తదితర పథకాలు భేష్ అని కొనియాడారు. ఎల్వత్ గ్రామంలో త్వరలోనే సీసీ రోడ్లు, మురుగుకాల్వలు నిర్మిస్తామన్నారు. రూ.54 లక్షల నిధులతో ఎల్వత్ నుంచి దౌలతాబాద్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముథోల్ నుంచి మహారాష్ట్రలోని ధర్మాబాద్ సరిహద్దు వరకు బీటీ రోడ్డు మరమ్మతుకు రూ.18 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జల్లావార్ చంద్రకాంత్, ఆత్మచైర్మన్ పోతారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, నాయకులు చంద్రశేఖర్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

భైంసారూరల్: సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ఆరుగురికి రూ.5లక్షల విలువైన సీఆర్‌ఎఫ్ చెక్కులను మండలంలోని దేగాం గ్రామంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తన స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, డైరెక్టర్ లస్మన్న, ఎంపీటీసీ నర్సారెడ్డి, నాయకుడు అమేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



ముధోల్‌లో విద్యార్థుల సూర్య నమస్కారాలు



కుభీర్: సూర్యనమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

ముధోల్/కుంటాల/కుభీర్/నర్సాపూర్(జి): రథసప్తమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా జరిగాయి. పలు పాఠశాలల్లో సకలశక్తి ప్రదాత సూర్యభగవాన్ని పూజించారు. ముథోల్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో 160 మంది విద్యార్థులు 14 మంది ఆచార్యులు కలిసి మొత్తం 23470 సూర్య నమస్కారాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు సారధి రాజు, ప్రభంకారిణి సభ్యులు పాల్గొన్నారు. కుంటాలలోని శాంతినికేతన్, కుభీర్‌లోని శ్రీసరస్వతీ శిశుమందిరంలో విద్యార్థులతో సూర్యనమస్కారాలు చేయించారు. నర్సాపూర్(జి)లోని పెద్ద హనుమాన్ ఆలయంలో శిఖరపూజ నిర్వహించారు. సర్పంచ్ రాంరెడ్డి, పురోహితుడు పొల్దె నరహరిశర్మ, జెడ్పీటీసీ చిన్నరామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, ఉప సర్పంచ్ సాయేందర్, కుల సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వృద్ధాశ్రమం సందర్శన

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి కె.అజేశ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన వృద్ధులకు సేవలు, వసతులు అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందిస్తాం

దస్తురాబాద్: వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను అందిస్తామని ఖానాపూర్ ఇన్‌చార్జి ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని బుట్టాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిచోట్ల వరినాట్లు వేస్తుండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. కరెంట్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపడుతామన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

బుద్ధవిగ్రహ ఏర్పాట్లు పరిశీలన

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్‌లో ఆదివారం బుద్ధవిగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహ ఏర్పాట్లను ముథోల్ సీఐ వినోద్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఎస్సై సాయికుమార్ ఉన్నారు.

శివాలయలో పూజలు

లోకేశ్వరం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన భక్తులు శివమాలధారణ శనివారం స్వీకరించారు. వైష్ణవ పురోహితుడు నరసింహస్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం శివాలయంలో రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు నిర్వహించారు. 21 రోజుల పాటు ఆలయంలో స్వాములు పూజలు చేయనున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

భగవాన్ బుద్ధమూర్తి ప్రతిష్టాపనను జయప్రదం చేయాలి

ఖానాపూర్: లోకేశ్వరం మండలం కనకాపూర్ గ్రామంలో ఈనెల 29న జరిగే భగవాన్ బుద్ధమూర్తి ప్రతిష్టాపన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని అంబేద్కర్ సంఘం, గిరిజన సంఘాల నాయకులు కోరారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. దేశంలోని చాతుర్వర్ణ వ్యవస్థ, మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేసి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన భగవాన్ బుద్ధ బోధనలు అందరికీ ఆదర్శనీయమన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు అశోక్, బానావత్ గోవింద్, అర్ల రమేశ్, మల్లెపల్లి స్వామి, రాజలింగం ఉన్నారు.

బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దశరథ్

కుంటాల : బీఆర్‌ఎస్ సోషల్ మీడియా జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా కల్లూర్ గ్రామానికి చెందిన పెంటావార్ దశరథ్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి ప్రకటించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మంత్రి ఐకేరెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ విజయలక్ష్మి రాంరెడ్డికి దశరథ్ కృతజ్ఞతలు తెలిపారు.

పశుమిత్రలకు వేతనాలు చెల్లించాలి

లోకేశ్వరం: పశుమిత్రలకు నెలనెలా వేతనాలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని మండల పశుమిత్రసంఘం సభ్యులు డిమాండ్‌ చేశారు. శనివారం ఈ మేరకు స్థానిక డెప్యూటీ తహసీల్దార్ ఆశోక్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పశుమిత్ర ఇంద్ర, మనీషా, అనూరాధ, కవిత, శోభ, విణారాణి, జ్యోతి, గంగామణి ఉన్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న భైంసా రూరల్ సీఐ చంద్రశేఖర్

కుంటాల: గ్రామాల్లో నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు భైంసా రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని విఠపూర్‌లో శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్ చలాన్లు ఉన్న 65 బైక్‌లను స్వాధీనం చేసుకోగా, అన్ని చలాన్లు చెల్లించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాల్లో అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్సైలు సాయికిరణ్, శ్రీకాంత్, షరీఫ్, సర్పంచ్ లక్ష్మీరమేశ్, ఉప సర్పంచ్ నవీన్, వీడీసీ చైర్మన్ అశోక్ తదితరులు ఉన్నారు.

ధర్నా విజయవంతం చేయాలి



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న గంగన్న

లక్ష్మణచాంద: కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఈనెల 30న హైదారాబాద్‌లోని ఎస్పీడీ కార్యాలయం ఎదుట చేపట్టే రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంగన్న కోరారు. ఈ ధర్నాకు మండలం నుంచి అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. స్థానిక కేజీబీవీలో నాన్ టీచింగ్ స్టాఫ్‌తో కలిసి శనివారం ఆయన ధర్నా గోడ ప్రతులను ఆవిష్కరించారు. కేజీబీవీల్లో చాలా కాలంగా పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్ అండ్ వర్కర్స్‌కు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదన్నారు. కవిత, లక్ష్మి, సహేద బేగం, లావణ్య, సుశీల, సుకవ్వ, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో పనిచేసేవారికి గుర్తింపు



ప్రదీప్‌ను సన్మానిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు లభిస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బీఆర్‌ఎస్ ఐటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొక్కుల ప్రదీప్‌ను ఎమ్మెల్యే నివాసంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా మూడేళ్లు ముగించుకుని నాలుగేళ్ల వసంతంలోకి వెళ్తున్న ఖానాపూర్ మున్సిపల్ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం శ్రీరాంనగర్ కాలనీలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాలను విడుదల చేశారు. తర్వాత స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అక్కడి నుంచి అంబేద్కర్‌నగర్ వెళ్లి పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో అంకం రాజేందర్, పుప్పాల శంకర్, రాజగంగన్న, పరిమి సురేశ్, గొర్రె గంగాధర్, జన్నారపు శంకర్, బండారి కిశోర్, వాల్‌సింగ్, భీమేశ్వర్, చంద్రహాస్ ఉన్నారు.

బీసీలను అణచివేస్తున్న ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్: ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ బీసీలను అణచివేస్తూ అభివృద్ధికి దూరం చేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ ఆరోపించారు. మండలంలోని మస్కాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఓబీసీ మోర్చా మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంతోపాటు రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీలు, ఓబీసీలంతా ఐక్యంగా ఉండి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు పడాల రాజశేఖర్, టేకు ప్రకాశ్, గొంగ ప్రవీణ్, తిరుమలగిరి, పుప్పాల ఉపేందర్, కాలేరి రాజేందర్, ఎనుముల స్వామి, పిట్టల భూమన్న, పుల్లయ్య, శ్రీను, పద్మయ్య, పుప్పాల పవన్, దాసరి రాజేశ్వర్, వాల్గోట్ సాయి, జక్కుల రవి, పెట్టెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‘పార్టీ బలోపేతానికి కృషి చేయండి’

ముథోల్: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ ముథోల్ అసెంబ్లీ నాయకుడు రామారావుపటేల్ పేర్కొన్నారు. మండలంలోని కారేగాం గ్రామంలో పార్టీ జెండాను శనివారం ఆయన ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఇంటింటికెళ్లి కేంద్ర పథకాల గురించి వివరించాలన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీజేపీ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు ముత్యంరెడ్డి, విఠోలి, మిర్జాపూర్ ఎంపీటీసీలు లక్ష్మీ నారాయణ, రజాక్, మాజీ సర్పంచ్ చక్రధర్‌పటేల్, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ సతీశ్‌రెడ్డి, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కుంటాల: స్థానిక ఆదర్శ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సహకారంతో అందించిన స్టడీ మెటీరియల్‌ను సర్పంచ్ సమత శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాత్రి, మాజీ సర్పంచులు కొత్తపల్లి బుచ్చన్న, బండి రమణాగౌడ్, నాయకుడు వెంకటేశ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

తానూరు: మండలంలోని భోసి, ఎల్వి పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఇంటలెక్చువల్ ఫోరం మనగుడి, మనబడి ట్రస్ట్ చైర్మన్ బద్దం భోజారెడ్డి స్టడీ మెటరియల్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు. హెచ్‌ఎంలు గంగాధర్, భూమన్నయాదవ్, సుదర్శన్, రమేశ్ ఉన్నారు.